

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 2 జనవరి 2026

పేజీలు 11


## శెట్టిపల్లి భూమి లబ్ధిదారులకు
# 15న ప్లాట్ల పంపిణీ



- లబ్ధిదారులకు ప్లాట్లు పంపిణీ చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- ప్లాట్లు కేటాయించబడిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఫీజు పూర్తి మినహాయింపు
- అర్హులైన వ్యవసాయదారులకు, ప్లాటుదారులకు ప్లాట్లు కేటాయింపులు జరుగుతాయి
- అధునాతన వసతులతో మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం
- జిల్లా కల్లెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులు పూర్తయాయ్యాని అర్హులైన వారికి లాటరీ విధానంలో ఈ నెల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపిక చేయనున్నానారని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కల్లెక్టరేట్ వీడియో కాన్ఫరేన్స్ హాల్ నందు తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ ఎన్. మౌర్య, తుడా అధికారులు, ఇతర సంబందిత అధికారులతో కలసి శెట్టిపల్లి గ్రామ కమిటీలు, వ్యవసాయదారులు సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులకు సర్వం సిద్ధం చేసామని, అర్హులైన అందరి వ్యవసాయదారులకు ప్లాటుదారులకు రెండు సెంట్లు తక్కువ లేకుండా ప్లాట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 15 న లాటరీ పద్దతిలో ముఖ్యమంత్రి లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్లాట్ ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై రిజిస్ట్రేషన్ ఫీజుల సమస్యకు సంబంధించి ముఖ్యమంత్రి కూడా కేబినేట్లో చర్చించి పూర్తి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసే విధంగా అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులైన లబ్దిదారులకు అందించే రిజిస్ట్రేషన్ పత్రాలు పక్కాగా హద్దులతో సహా ముద్రించి ఇచ్చే విధంగా తుడా, రెవిన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఒక రోజున పండుగ వాతవరణంలో పట్టాలను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మోడల్ టౌన్ షిప్ కు మిగతా 5లో..




## నియోజకవర్గ విభజనతో
# తిరిగి పూర్వ వైభవం

### డివిజన్ కేంద్రం గూడూరే!.. ఎంఎల్ఏ డాక్టర్ పాశిం

**గూడూరు, మేజర్‌న్యూస్** నియోజకవర్గ విభజనతో తిరిగి పూర్వ వైభవం వస్తుందని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. గురవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను నాయకులు, అభిమానులు మధ్య క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నియోజకవర్గాన్ని రెండుగా మార్చిందన్న కేవలం పరిపాలనా పంమైన సర్దుబాటు మాత్రమేనన్నారు. ఆ రెండు మండలాలు గూడూరు మిగతా 5లో..



## ఈ ఏడాది రికార్డు స్థాయిలో
# లడ్డూల విక్రయం

- గత ఏడాదితో పోల్చితే 10 శాతం అధికం
- లడ్డూల రుచి, నాణ్యతపై భక్తుల్లో సంతృప్తి
- డిసెంబర్ 27న అత్యధికంగా 5.13 లక్షల లడ్డూల విక్రయం

8లో..



4లో



జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

# రోడ్డు భద్రత సూచనలను అందరూ పాటించాలి



## టిటిడి ఈఓను కలసిన టిడిపి నేతలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకొని గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి అనిల్ కుమార్ సింఘాల్‌ను తెదేపా రాష్ట్ర, జిల్లా నేతలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం టిటిడి ఈవోను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర నేతలు సూరా సుధాకర్ రెడ్డి, పుష్పావతి యాదవ్, బుల్లెట్ రమణ, డాక్టర్ కోడూరు బాల సుబ్రమణ్యం, బిజె కృష యాదవ్, మైనం బాలాజీ నాయుడు లు ఉన్నారు. అంతకు ముందు వీరంతా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడులను కలిసి సాలువులతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



దర్శనం అనంతరం పులివర్తి నాని దంపతులు

8లో



## శ్రీవారి సన్నిధిలో పలువురు ప్రముఖులు



శ్రీవారి సన్నిధిలో జమ్మూ కాశ్మీర్ గవర్నర్



## ఎస్‌టియు నూతన క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్ టి యు నూతన సంవత్సరం 2026 డైరీ, క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖ అధికారులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ మేరకు గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎస్ టి యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్ యాదవ్, మునికృష్ణ నాయుడు ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్ ను డీఈఓ కేవిఎన్ కుమార్, ఏపిసి గౌరీ శంకర్ ఆవిష్కరించి ఆ సంఘ నేతలకు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారులను ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ అధికారి కందిపాటి ధనంజయులు నాయుడు, ఎస్ టి యు జిల్లా జిల్లా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెవెన్యూ మంత్రిని కలిసిన వీఆర్‌ఏ సంఘం నాయకులు



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** నూతన సంవత్సరం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, సిసిఎల్ఏ జయలక్ష్మి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీఆర్ఏ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గరికపాటి బ్రహ్మయ్య, రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రెటరీ యామల లక్ష్మణ, మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఎం. నరేష్ రామాంజనేయులు, జానీ బాషా,కిరణ్ కుమార్,మరియు ఇతర వీఆర్ఏ లు పాల్గొన్నారు.

## ఎస్వీయూ రిజిస్టర్ కు టెక్నికల్ స్టాఫ్ శుభాకాంక్షలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ భూపతి నాయుడుకు ఇంజనీరింగ్ కాలేజీ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం రిజిస్టర్ ఛాంబర్ లో ఆయనను ప్రెసిడెంట్ సురేష్ బాబు, సెక్రటరీ సోమశేఖర్, అనిల్ కుమార్, రాజశేఖర్, దామోదర్ నాయుడు, సుబ్రహ్మణ్యం, పవన్ కుమార్ చలపతి, లక్ష్మీనారాయణ కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## అనితర సాధ్యుడు ఎంఎల్ఏ సునీల్‌కుమార్

**గూడూరు, మేజర్‌న్యూస్** నియోజకవర్గ ప్రజల ఆందోళన ప్రారదోలి గూడూరును నెల్లూరులో కలపి ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ మరోసారి అనితర సాధ్యుడని నిరూపించుకున్నారని నాయకులు అభినందించారు. గురువారం నూతన సంవత్సరం సందరరేగా ఎంఎల్ఏని నియోజకవర్గంలోని నాయకులు క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా గూడూరుకు చెందిన నాయకులు తయారు చేయించిన చిత్ర పటం అందరినీ ఆకట్టుకుంది. గూడూరుని తిరిగి నెల్లూరు జిల్లాలో కలపాలని కంకణం కట్టుకుని సాధించిన ఘనుడు సునీల్ అంటూ చిత్ర పటం తయారు చేయించారు. నూతన సంవత్సరం సందరరేగా చిత్రపటాన్ని ఎంఎల్ఏ చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు. సిబ్బంది, మండలాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా బియ్యపు శ్రీపవిత్రరెడ్డి జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె కాటంరెడ్డి శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు జన్మదినం వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పార్టీ కార్యాలయం కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిపోయింది. పండుగ వాతావరణం నెలకొన్న ఈ వేడుకల్లో నియోజకవర్గం నలుమూలలు నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళా ప్రతినిధులు భారీ ఎత్తున తరలివచ్చారు. కార్యకర్తలు కోలాహలం మధ్య శ్రీపవిత్ర రెడ్డి కేక్ కట్ చేసి తన పుట్టినరోజు జరుపుకున్నారు. వైఎస్సార్సీపీ నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ పెద్దలు మరియు సీనియర్ నాయకులు శ్రీపవిత్ర రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. బియ్యపు మధుసూదన్ రెడ్డి నాయకత్వంపై ఉన్న అభిమానాన్ని చాటుతూ, కార్యకర్తలు జై బియ్యపు మధుసూదన్ రెడ్డి నినాదాలతో కార్యాలయాన్ని హోరెత్తించారు. అనంతరం శ్రీపవిత్ర రెడ్డి తనకి జన్మదినం శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.





## మా పెద్దాయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**పెళ్ళకూరు, మేజర్ న్యూస్ :** మా పెద్దయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అంటూ మండలంలోని వైకాపా నేతలు చిల్లకూరులోని వారి నివాసం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. మండలంలోని చిల్లకూరు గ్రామానికి చెందిన ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్, వై.యస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డికి మండలంలోని వైసీపీ నేతలు హ ృదయపూర్వక నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేసారు.మండల పరిషత్ అధ్యక్షులు పొలంరెడ్డి శేఖర్ రెడ్డి,జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,మండల వైసీపీ అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం మాజీ ఎన్.డి.సి.సి.బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ని శాలువాతో సత్కారించి గజమాలలో పూలబొకే ఇచ్చి హ ృదయ పూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్లు మోహన్,వైసీపీ మండల ఉపాధ్యక్షులు చుట్టు గురవయ్య,వైసిపి సీనియర్ నాయకులు కరుణం రఘు నాయుడు,చింతకాని మధు సూదన్ నాయుడు,మండల యువజన విభాగ అధ్యక్షులు సాగి జితేంద్ర నాయుడు,నాయకులు బండి బాలు, అట్ల కృష్ణయ్య,అట్ల గోపాల్, కన్నలి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

### శ్రీకాళహస్తి ఆర్టీవో దామోదర్ నాయుడు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రాంతంలో రహదారి భద్రతానియమాలను వాహనదారులు పాటించాలని శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ అ్యధికారి దామోదర్‌నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ కార్యాలయంలో గురువారం రహదారి భద్రత మాసోత్సవాలు 2026ను మోటార్ వాహన తనిఖీ అధికారి బి దామోదర నాయుడు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మాసోత్సవాలు జనవరి 1 నుండి జనవరి 31 వరకు జరుగుతుందన్నారు. ముఖ్యంగా రహదారి భద్రత గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం, రహదారి ప్రమాదాలను తగ్గించడం దీని ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమము 'శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన' అనే నేపథ్యంతో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. 2024 వ సంవత్సరంతో పోలిస్తే 2025 లో ప్రమాదాలు శ్రీకాళహస్తి పరిధిలో పెరిగాయని తెలిపారు. ఇందుకు ముఖ్య కారణం మనకు గత సంవత్సరం నుండి ఆరు వరు సల రహదారి అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ రహదారిలో శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు సమీప గ్రామస్తులు ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్** మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధికార పార్టీ నాయకులు తమ అధినాయులను ఉయదం నుంచే కలసి శుభాకాంక్షలు తెలిపేందుకు ఉత్సాహం చూపారు. మండల కేంద్ర చిల్లకూరులోని తెలుగుదేవం నాయకులు పెంచలకోన లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజి ఛైర్మెన్ తానంకి నానాజి ఇంట పండుగ వాతావరణం నెలకొంది. మండలం నలుమూలల నుంచి నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు నానాజి ఇంటికి చేరుకుని శాభాకాంక్షులు తెలిపారు. ఈ సందరరేగా శుభాకాంక్షులు తెలిపేందుకు వచ్చిన నాయకులకు నానాజి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడమే కాకుండా అందరికీ అల్పాహారం, తీపి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల నాయకులు జానకిరామిరెడ్డి, గుండాల లీలావతి, రామచంద్ర రావు, పట్టాభిరెడ్డి, కొండా రామచంద్రారెడ్డి, సతీష్‌రెడ్డి, యశ్వంత్, మేకల కుమార్‌యాదవ్, త్రివిక్రమ్, భాస్కర్, ఆవుల ప్రభాకర్‌యాదవ్, కోట సతీష్‌యాదవ్, పల్లమాల అనిల్, నాగరాజు, మూగ శంకరయ్య, రావుల వెంకటేశ్వర్లు, జాకీర్, ఆకుల సుధీర్, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఈఓను కలిసిన అపుస్మా నాయకులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

నూతన సంవత్సరం సందరరేగా అపుస్మా రాలయసీమ జోన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ విశ్వనాథెడ్డి, నాయకులు గురువారం డీఈఓ కేవీఎన్ కుమార్ ను కలసి పుష్పగుచ్ఛాన్నీ అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అపుస్మా నాయకులు డాక్టర్ వెంకటేశ్వరులు, రవీంద్ర రెడ్డి, ఎస్ఎం బాషా, శ్రీధర్ రెడ్డి, రామక ృష? రెడ్డి, ప్రసాద్, రఘు నారాయణరావు పాల్గొన్నారు.

## ఎన్‌టిఎఐఈ క్యాలెండర్ ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**

ఉమ్మడి చిత్తూరు జిల్లా నాన్ టీచింగ్ అసోసియేషన్ 2026 నూతన క్యాలెండర్‌ను ఆర్ ఐ ఓ కార్యాలయంలో గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఓ రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రవి, నాన్ టీచింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వర్ రెడ్డి, కార్యదర్శి మాధవ నివాస్, మహిళా కార్యదర్శి శిరీష, కార్యనిర్వాహ కార్యదర్శి మునిశంకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మంజునాథ్, మాజీ అధ్యక్షుడు మాధవరావుతో కలసి ఆవిష్కరించి అసోసియేషన్ నేతలకు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొని వ్యక్తి మృతి

**చౌడేపల్లి మేజర్ న్యూస్:**మండల పరిధిలోని ఏ కొత్తకోట గ్రామ సమీపంలో గురువారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో వెళ్తున్న ఏ కొత్తకోట గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటరమణ(60) అక్కడికక్కడే మృతి చెందారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అమర్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం పలమనేరు మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చేతుల మీదుగా సూర్య దినపత్రిక కేలండర్ ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అక్కడ ఉన్న ప్రజలకు సూర్య దినపత్రిక విలేకరి అనిల్ కుమార్ యాదవ్ క్యాలెండర్ ను పంచిపెట్టారు. అనంతరం సూర్య విలేకరి అనిల్ కుమార్ మాట్లాడుతూ... తాను సూర్య దినపత్రికలో పనిచేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అదేవిధంగా సూర్య దినపత్రిక కు కృషి చేస్తానన్నారు. అనంతరం సూర్య దినపత్రిక ఎడిటర్ ఆర్ ఎం, బి ఎం కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేస్తే పోటీ చేస్తా

**- జన్మదిన వేడుకల్లో విశ్రాంతి డిఎస్‌పి సుకుమార్ బాబు**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సీనియర్ టిడిపి నాయకులు విశ్రాంత డిఎస్ పి సుకుమార్ బాబు జన్మదిన వేడుకలు గురువారం అతని స్వగృహమునందు ఘనంగా నిర్వహించారు. ఆయనకు టిడిపి నాయకులు కార్యకర్తలు వివిధ కుల సంఘాల నాయకులు నియోజకవర్గ ప్రజలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్యే ఎలక్షన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుంగనూరు నియోజకవర్గం ఎంఎల్ఏ అభ్యర్థిగా తనను ఎంపిక చేస్తే పోటీ చేస్తా అన్నారు. గతంలోనూ తన తండ్రి డేవిడ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేశారని, తను రిటైర్డ్ అయినప్పటి నుండి పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసామన్నారు మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## మండల పార్టీ అధ్యక్షుడిని కలసిన నాయకులు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డిని మండల నాయకులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఉదయం నుంచే పలు గ్రామాల నాయకులు అధ్యక్షుడిని శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో మండలాభివృద్ధిలో మరింత చురుకుగా ఉంటూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అధ్యక్షుడుని కలసిన వారిలో మేకల కుమార్‌యాదవ్, తిక్కవరం సర్పంచ్ సతీష్‌రెడ్డి, ఉపసర్పంచ్ ప్రభాకర్‌యాదవ్, చాకర యశ్వంత్, తొణుకుమాల సర్పంచ్ త్రివిక్రమ్, ఉప సర్పంచ్ భాస్కర్, చిల్లకూరు పిఎసిఎస్ సిఇఓ రామనాయుడు, సిబ్బంది, మూగ శంకరయ్య, జాకీర్, వెంకటకృష్ణయ్య, తిక్కవరం ప్రజలు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## స్ప్రింగ్ ఫెస్ట్‌లో ఎమరాల్డ్స్ విద్యార్థులు ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇటీవల నంద్యాల శ్రీరామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్ప్రింగ్ ఫెస్ట్ 2025లో తిరుపతి ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభచాటారు. ఈ పోటీలలో తమ కళాశాలలో బిబిఏ చదువుతున్న కావ్య ప్రతిష్టాత్మకమైన యంగ్ మేనేజర్ అవార్డును జశ్వంత్, పవన్, శ్రీవంత్ కైవసం చేసుకుని బిజినెస్ క్విజ్ లో ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల డైరెక్టర్లు విశ్వనాథ్, గిరిధర్ తెలిపారు. ఈ సందర్భంగా విజేతగా నిలిచిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసంచాలకులు మునిరత్నం జానకిరామ్. శ్రీనివాసులు నాదముని, ఉపాధ్యాయులు జాషువా భానుకిరణ్, శివారెడ్డి పాల్గొన్నారు.



# సమష్టి కృషితో వర్సిటీ మరింత అభివృద్ధి : వీసీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరంలో బోధన బోధనేతర సిబ్బంది సమిష్టి కృషితో మహిళా వర్సిటీని అభివృద్ధి పదంలో నడుపుతామని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ స్పష్టం చేశారు. ఈ మేరకు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని, అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బందితో కలిసి విసి బంగ్లాలో నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విసి ఉమ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి 20205లో జరిగిన అభివృద్ధి పనులను ప్రాజెక్టులను గురించి వివరించారు. 2026లో అందరు సమిష్టి కృషితో మహిళా వర్సిటీ మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన విషయాలను దిశా నిర్దేశం చేశారు. అందరి సహకారంతోనే ఈ అభివృద్ధిని సాధించగలమని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజనిమాట్లాడుతూ మహిళా వర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్ ప్రొ బియన్.నీలిమ గత సంవత్సరం జరిగిన అభివృద్ధిని ఒక డాక్యుమెంట్ రూపంలో పొందుపరిచి అధ్యాపకులకు షేర్ చేశారు. విసి ఉమ 2026 మొదటి ఇష్యూ జ్ఞనవి జర్నల్ ను లాంచ్ చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీలో నాన్ టీచింగ్ ఉద్యోగాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో (కేజీబీవీ) 2025-28 విద్యా సంవత్సరానికిగాను నాన్- టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారులు గౌరీ శంకర్, కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక, ఔట్సోరింగ్ విధానంలో 32 పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలియజేశారు. అన్ని పోస్టులకు మహిళా అభ్యర్థుల మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఇందులో టైప్-3 విభాగంలో ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్ -3, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్-2, అటెండర్-1, అసిస్టెంట్ కుక్-1, స్కావెంజర్-1 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అలాగే టైప్-4 విభాగంలో వార్డెన్ -3, పార్టమ్ టీచర్-4, చౌకిదార్-4, హెడ్కుక్-4, అసిస్టెంట్ కుక్-8 పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వార్డెన్ పోస్టులకు డిగ్రీతో పాటు బీఈడీ, టీచర్ పోస్టులకు బీఎస్సీ మ్యాథ్స్ తో పాటు బీఈడీ, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు ఇంటర్‌తో పాటు కంప్యూటర్ కోర్సు అర్హతగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. కుక్, అసిస్టెంట్ కుక్, చౌకిదార్, అటెండర్ తదితర పోస్టులకు నిర్దిష్ట అర్హతలేదని, అనుభవం అవసరమని తెలిపారు. అర్హతగల అభ్యర్థులు ఈ నెల 3వ తేదీ నుంచి 11వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, సమగ్ర శిక్షా కార్యాలయం, తిరుపతి జిల్లా నందు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో మండలాన్ని యూనిట్గా తీసుకుని కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఎంపిక కమిటీ వాక్ ఇన్‌ఇంటర్వ్యూలు నిర్వహించి, ఈనెల 28వ తేదీన మెరిట్ జాబితాను విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి విధులకు హాజరుకావాల్సి ఉంటదని తెలియజేశారు.

## కొత్త ఏడాదిలో ప్రజలకు సుఖసంతోషాలు కలగాలి

**- ఎంపీపీ విజయలక్ష్మమ్మ**

**-కొత్త ఆశలు,కొత్త కలలు,కొత్త విజయాలతో అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి:సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి**

**- ఎంపీపీ సన్నారెడ్డి విజయలక్ష్మమ్మను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మండల పరిషత్ అధికారులు**

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** కొత్త ఏడాదిలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు అంతా శుభమే జరగాలని,చిట్టమూరు మండల పరిషత్ అధ్యక్షురాలు సన్నారెడ్డి విజయలక్ష్మి కోరారు. నూతన సంవత్సర సందర్భంగా గురువారం మండల పరిషత్ కార్యాలయ అధికారులు పలువురు ఎంపీపీ విజయలక్ష్మమ్మను వారి నివాసంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.ఎన్నో అనుభూతులను మిగిల్చిన 2025కు వీడ్కోలు పలికి కొత్త ఆశలు,కలలు, విజయాలతో 2026 నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని వైయస్సార్సీపి చిట్టమూరు మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు. మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,మిత్రులు, శ్రేయోభిలాషులు, రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి జీవితాల్లో శాంతి, సంతోషం ఉండాలని బలమైన సుసంపన్నమైన భవిష్యత్తు నిర్మాణానికి కొత్త శక్తిని నింపాలని ఆకాంక్షించారు.కొత్త సంవత్సరం సానుకూల మార్పులకు కొత్త సంకల్పాలకు, సమిష్టిగా సంకల్ప బలంతో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, తిరుగులేని విజయాల సాధనకు ఈ ఏడాది అందరికీ అద్భుతమైన సంవత్సరం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అన్ని ప్రయత్నాలు విజయవంతం కావాలని మంచి ఆరోగ్యం,ఆనందంతో ఉండాలన్న సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి మరోసారి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మేజర్ న్యూస్ కు తెలిపారు.





## ఎన్‌టిఎఐఈ క్యాలెండర్ ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా నాన్ టీచింగ్ అసోసియేషన్ 2026 నూతన క్యాలెండర్‌ను ఆర్ఐఓ కార్యాలయంలో గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఓ రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రవి, నాన్ టీచింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వర్ రెడ్డి, కార్యదర్శి మాధవ నివాస్, మహిళా కార్యదర్శి శిరీష, కార్యనిర్వాహ కార్యదర్శి మునిశంకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మంజునాథ్, మాజీ అధ్యక్షుడు మాధవరావుతో కలసి ఆవిష్కరించి అసోసియేషన్ నేతలకు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ నేతలు ఆర్ ఐ ఓ రాజశేఖర్ రెడ్డిని ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో ఎన్ టి ఎ ఐ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ మంత్రిని కలిసిన వీఆర్‌ఏ సంఘం నాయకులు

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, సిసిఎల్ఏ జయలక్ష్మిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీఆర్ఏ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గరికపాటి బ్రహ్మయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యామల లక్ష్మణ, మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు నరేష్ రామాంజనేయులు, జాని బాషా, కిరణ్‌కుమార్, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.



# ఎంపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**క్యూ కట్టిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, చిత్తూరు పార్లమెంటు ప్రజలు**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, తెలుగు తమ్ముళ్లు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు నేతృత్వంలో చిత్తూరు ఎంపీ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. 2026 నూతన సంవత్సరం చిత్తూరు పార్లమెంటు పరిధిలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున చిత్తూరు నగరం, లక్ష్మీనగర్ కాలనీలోని ఎంపీ కార్యాలయానికి క్యూ కట్టారు. తమ అభిమాన నాయకుడు దగ్గుమళ్ళ ప్రసాదరావును మర్యాద



పూర్వకంగా కలిసి న్యూ ఇయర్ విషెస్ తెలియజేశారు. చిత్తూరు ఎంపీ కార్యాలయానికి తరలివచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, సాదరంగా ఆహ్వానించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ప్రతిగా అందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధానంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్, చూడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే మనోహర్, కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ పాలకమండలి అధ్యక్షులు మణినాయుడు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్, టిడిపి చిత్తూరు పార్లమెంటు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి సీనియర్ నేతలు చంద్రప్రకాష్, కాజూరు బాలాజీ, తెలుగుయువత జిల్లాఅధ్యక్షుడు రాజేష్, యాదవసాధికారత సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌యాదవ్, కూటమి నాయకులు వెంకటేష్‌యాదవ్, రాజశేఖర్‌నాయుడు, భాస్కర్‌నాయుడు, తిరుమల, అలాగే టిడిపి, బిజేపి, జనసేన, ప్రజాసంఘాల నాయకులు, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, చిత్తూరు పార్లమెంటు ప్రజలు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే జీజేఎంకి వెల్లివెత్తిన నూతన సంవత్సర శుభాకాంక్షలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:**

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌కి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. గురువారం ఉదయం చిత్తూరు లక్ష్మీ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే వారి కార్యాలయం ప్రజా దర్బార్‌కు ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించి కేకులు కట్ చేశారు. నోటు పుస్తకాలు, పెన్నులు, విద్యా సామాగ్రి, మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని గుడిపాల, చిత్తూరు రూరల్, చిత్తూరు రెవెన్యూ శాఖ సిబ్బంది, నగరపాలక పరిధిలోని వివిధ శాఖల అధికారులు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ఎమ్మెల్యే కార్యకర్తలకు ఉదయం అల్పాహారం అందించారు. క్యాలెండర్లు, మిఠాయిలు పంచిపెట్టారు.



# శివయ్య సేవలో హైకోర్టు జడ్జి జ్యోతిర్మయి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు జస్టిస్ జ్యోతిర్మయి, జడ్జి, హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి విచ్చేశారు. ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. సదరు కార్యక్రమంలో ప్రోటోకాల్ ఎఈఓ మోహన్, కోర్టు ప్రోటోకాల్ జడ్జిలు శ్రీనివాసనాయక్, కృష్ణప్రియ, కోర్టు పర్యవేక్షకులు రవి, ఎపిఆర్ఓ రవి, స్థానిక కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే అరణిని కలసిన సింగంశెట్టి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులను రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, కూటమి నాయకులు గురువారం కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి శాలువాతో ఘనంగా సత్కరించి కొత్త సంవత్సరంలో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో లిసురేష్, సూర్య ప్రకాష్, జంగం ముని సుబ్రహ్మణ్యం, గంగయ్యలు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన అంజూరు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారిసురేష్, పటాన్ ఫరీద్, మొగరాల గణేష్, పీఎం చంద్ర, గోర, ఫజల్, వల్ల గోపి, ముని కృష్ణారెడ్డి, పెరుమాళ్ చౌదరి, ఉన్నం సునీల్‌నాయుడు, మధు రెడ్డి, బాల, సుధీర్, సాయి, ఆజాద్ పాల్గొన్నారు.



# కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మురళిరాయల్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సర సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మురళి కందుకూరి. గురువారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# రోడ్డు భద్రత సూచనలను అందరూ పాటించాలి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు గురువారం స్థానిక కలెక్టరేట్లోని ఛాంబర్ నందు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ప్రారంభించి, గోడ పత్రికలను, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, రహదారిపై జాగ్రత్తగా వాహనాన్ని నడపడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని, జరుగుతున్న ప్రమాదాలలో 90శాతం నిబంధనలు పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తమ కుటుంబాలను, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి 01 నుంచి నుండి 31 వరకు జరుగుతాయని, ఈ నెల రోజుల పాటు రహదారి భద్రతా నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ వర్గాల ప్రజలకు, వాహన చోదకులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో నిరంజన్ రెడ్డి ఇతర రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.



# టీడీపీనేత భువన్ కుమార్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయ కులు, తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ పి భువన్ కుమార్ రెడ్డికి నగరంలోని పలువురు ప్రముఖులు, తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఉద్యోగులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, సన్నిహితులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భువన్ కుమార్ రెడ్డిని ఆయన స్వగృహంలో శాలువలతో ఘనంగా సత్కరించి పూల బోకెలను అందజేశారు. నగరంలోని ఆకుతోట వీధి, పలు డివిజన్లకు చెందిన వారంతా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో కొత్త సంవత్సరములు ఏ కార్యక్రమం చేపట్టిన ఎటువంటి ఆటంకాలు కలగకుండా ముందుకు సాగాలని, భవిష్యత్తులో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో వెంకట రమణారెడ్డి, రమేష్ రెడ్డి, గురువారెడ్డి, సురేష్ రెడ్డి, రాజేంద్ర రెడ్డి, చంద్రారెడ్డి, సుదర్శన్ రెడ్డితో పాటు కూటమి నాయకులు ఉన్నారు.



# నియోజకవర్గ విభజనతో తిరిగి పూర్వ వైభవం

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గ పరిధిలోనే ఉంటాయన్నారు. డివిజన్ కేంద్రంగా విరాజిల్లుతున్న గూడూరు ఇకపైనా డివిజన్ కేంద్రంగానే ఉంటుందన్నారు. కొందరు పనిగట్టుకుని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. మూడు మండలాలు, పురపాలక సంస్థకు డివిజన్ కేంద్రం, సబ్‌కలెక్టర్, డివిజనల్ పోలీస్ కార్యాలయాలు తీసేస్తారంటూ పుకార్లు చేస్తున్నట్లు విమర్శించారు. నియోజకవర్గానికి నెల్లూరుతో ఉన్న సాంస్కృతిక, చారిత్రిక అంశాలతోనే గూడూరును




నెల్లూరులో కలపాలన్న ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుందన్నారు. చిట్టమూరు, వాకాడు మండలాలు తనకు అత్యంత ప్రాధాన్యమైనవిగా పేర్కొన్నారు. ఇకపై కూడా అన్ని మండలాలతో పాటు ఆ రెండు మండలాల అభివృద్ధి, సంక్షేమంలో సమ ప్రాధాన్యం ఉంటుందన్నారు. నాయకులు ఎంఎల్‌ఏ పిలుపు మేరకు విద్యార్ధులకు అవసరమైన మౌలికసౌకర్యాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, బిల్లు చెంచు రామయ్య, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, అబ్దుల్‌రహీమ్, మస్తాన్ నాయుడు, ఇశ్రాయల్‌కుమార్, చంద్రమౌళినాయుడు, గుండాల లీలావతి, మట్టం శ్రావణి, యశ్వంత్, జానకిరామిరెడ్డి, సతీరెడ్డి, త్రివిక్రమ్, కోట సతీష్‌యాదవ్, మేకల కుమార్‌యాదవ్, మూగ శంకరయ్య, వెంకట కృష్ణయ్య, పలగాటి భాస్కర్‌రెడ్డి, జలీల్, మధు యాదవ్, మోహన్‌రెడ్డి, కిషోర్‌నాయుడు, ఏసుపాక పెంచలయ్య, వేములసునీల్ అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శెట్టిపల్లి భూమి లబ్ధిదారులకు 15న ప్లాట్లు పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించి తుడా ద్వారా 65 ఎకరాలు కేటాయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణంతో పాటు వాణిజ్య భవనాలు, అంతర్గత రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీరు, విద్యుత్ , మరియు దేవాలయం, పార్కులు, శ్మశానవాటిక వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు .ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యు అధికారి రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు,అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, సూర్యనారాయణమ్మ, వాసుదేవ నాయుడు ఎస్ఈ కృష్ణారెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, తుడా సర్వేయర్ దేవానంద్, గ్రామ సర్వేయర్లు, ఏఈసి ఓఎం సంస్థ ప్రతినిధులు, డిటి రామచంద్ర, విఆర్ఓ ప్రసాద్, సర్వేయర్ రమేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు టిడిపి నేత పోట్లపూడి రాజేష్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీకి టిడిపి నేత ఎస్.జెవెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్, బి.సాయిరాం కిషోర్‌లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.సూళ్లూరుపేట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోట్లపూడి రాజేష్,బి సాయిరాం కిషోర్‌లు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీకి శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలు అందజేసి, సన్మానించి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ, ప్రజల మనలను అందుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా శంకర్ యాదవ్ జన్మదిన వేడుకలు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణం ఖాదీ కాలనీలో భారతీయ అఖిల భారతీయ యాదవ సంఘం కార్యదర్శి శంకర్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరుపతి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈకార్యక్రమంలో అన్న రామచంద్ర, నరసింహయాదవ్ ఆర్‌సి.మునికృష్ణ, బాలయాదవ్, అశోక్ సామ్రాట్ యాదవ్, ఆర్‌ఆర్ యాదవ్, సాయి యాదవ్, కృష్ణా యాదవ్, చిరంజీవి యాదవ్, ప్రకాష్ యాదవ్, జీవా యాదవ్ హరి యాదవ్ మునికృష్ణ, శ్రీధర్ వర్మ, చిట్టబాబు యాదవ్, భాస్కర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# కోలా ఆనంద్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన డక్కిలి శివ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తి మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన మండువా వినోద్ కుమార్. వాళ్ల మిత్రుడు డక్కిలి శివ తో కలిసి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలాఆనంద్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో ఆయురా రోగ్యాలతో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.



# కూరపాటి శంకర్ రెడ్డికి ప్రణీత్ రెడ్డి శుభాకాంక్షలు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాగలాపురం పట్టణ టిడిపి యువ నాయకుడు టీ జే ప్రణీత్ రెడ్డి సత్యవేడు నియోజకవర్గం ప్రోగ్రాం కోఆర్డినేటర్‌కురపాటి శంకర్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు వారి స్వగృహంలో తెలియజేశారు. మీ అండదండలతో మండల అభివృద్ధి కోసం కష్టపడు తామని ఈ నూతన సంవత్సరంలో కార్యకర్తలు అందరం కలుపుకొని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతూ, మీ సహాయ సహకారాలు తో ముందుకు సాగుతామని, మీ సహాయ సహకారలు మాకు ప్రోత్సాహాన్ని అందించాయి. ఈ నూతన సంవ త్సరం మీకు, మీ కుటుంబ సభ్యుల కు మంచి ఆరో గ్యం, సంఖసంతో షాలు, విజయాలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పార్టీ బలోపేతం, ప్రజాసేవలో మీ మార్గదర్శకత్వంతో కలిసి మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తు ప్రణీత్ రెడ్డి శుభా కాంక్షలు తెలియజేశారు.



# తలకోన సిద్ధేశ్వరుని సేవలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి

**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** తలకోన సిద్ధేశ్వరస్వామి వారిని మాజీ మంత్రి, పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి, తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు దర్శించుకున్నారు. ప్రతి ఏటా కొత్త సంవత్సరం రోజున పెద్దిరెడ్డి, చెవిరెడ్డి కుటుంబీకులు కలసికట్టుగా తలకోన వెళ్లి స్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్లడం ఆనవాయితీ. ఆ మేరకు గురువారం తిరుపతి నుంచి బయలుదేరి తలకోన చేరుకున్నారు. భారీ కాన్వయ్‌తో పెద్దిరెడ్డి, చెవిరెడ్డి కుటుంబీకులతో పాటు పార్టీ నాయకుల, కార్యకర్తలు ఆలయం వద్దకు చేరుకోగ వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్న తరువాత ఆలయ ఈఓ రవీంద్రరాజు శాలువతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ అన్నదాన కేంద్రంలో స్థానికులు ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు హాజరైన మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, మోహిత్‌రెడ్డిలు అందరితో ఆత్మీయంగా మాట్లాడారు.

**వైసీపీ నేతల నుంచి అపూర్వ స్వాగతం...** తిరుపతి నుంచి తలకోనకు బయలుదేరిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలకు దారి పొడవునా ఘన స్వాగతం పలికారు. మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ సహదేవరెడ్డి, ఎర్రావారిపాళెం మండల పార్టీ సీనియర్ నాయకులు చెంగల్‌రెడ్డిలు తిరుపతి నుంచి వారి వెంటరాగా భాకరాపేట సర్పంచ్ సాకిరి భూపాల్, మండల పార్టీ అధ్యక్షులు సింహాల మోహన్, పార్టీ సీనియర్లు సాదరస్వాగతం పలికారు. బాణా సంచా పేల్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎర్రావారిపాళెం, నెరబైలు ప్రాంతాల్లో పార్టీ నాయకులు కాన్వయ్‌ను ఆపి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, మోహిత్ రెడ్డిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆలయం వద్దకు భారీగా చేరుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువలు, బొకేలతో వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.







## ఎస్‌టియు నూతన క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్‌టియు నూతన సంవత్సరం 2026 డైరీ, క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖ అధికారులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ మేరకు గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎస్ టి యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్ యాదవ్, మునికృష్ణ నాయుడు ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్ ను డీఈఓ కేవీఎన్ కుమార్, ఏపిసి గౌరీ శంకర్ ఆవిష్కరించి ఆ సంఘ నేతలకు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారులను ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ అధికారి కందిపాటి ధనంజయులు నాయుడు, ఎస్ టి యు జిల్లా జిల్లా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్టీఐ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి

**– సమాచార హక్కు చట్టం కార్యకర్తల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ**



**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్ :** సమాచార హక్కు చట్టం కార్యకర్తల సంఘం వ్యవస్థాపకులు జి.ముత్తు, రాష్ట్ర సెక్రటరీ జి.కిరణ్ కుమారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్షులు, సభ్యులందరికీ నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి తెలిపారు. తిరుపతి జిల్లా యర్రావారి పాలెం మండలం, తలకోనలో సమాచార హక్కు చట్టం కార్యకర్తల సంఘం క్యాలెండర్‌ను, డైరీలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ఆర్టీఐ కార్యకర్తల భాగస్వామ్యం కీలకంగా మారుతుందని తెలిపారు. వారితో పాటు చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు హర్షిత్ రెడ్డి, సమాచార హక్కు చట్టం కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షులు పి.నరేష్, సభ్యులు పెద్ద రెడ్డెప్ప, మనోహర్, నూరేషా, నాగూర్ షా, ఓబులేసు, అశోక్ కుమార్ రెడ్డి పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**పెళ్ళకూరు, మేజర్ న్యూస్ :** మా పెద్దయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అంటూ మండలంలోని వైకాపా నేతలు చిల్లకూరులోని వారి నివాసం వద్దుకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. మండలంలోని చిల్లకూరు గ్రామానికి చెందిన ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్, వై.యస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డికి మండలంలోని వైసిపి నేతలు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు.మండల పార్టీ అధ్యక్షులు పొలంరెడ్డి శేఖర్ రెడ్డి,జడ్పీటీసీ సభ్యులు నస్నం ప్రిస్సిల్లా,మండల వైసీపీ అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం మాజీ ఎన్.డి.సి.సి.బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ని శాలువాతో సత్కారించి గజమాలలో పూలబొకే ఇచ్చి హృదయ పూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్లు మోహన్,వైసీపీ మండల ఉపాధ్యక్షులు చుట్టు గురవయ్య,వైసిపి సీనియర్ నాయకులు కరుణం రఘు నాయుడు,చింతకాని మధు సూదన్ నాయుడు,మండల యువజన విభాగ అధ్యక్షులు సాగి జితేంద్ర నాయుడు,నాయకులు బండి బాలు,అట్ల కృష్ణయ్య,అట్ల గోపాల్, కన్నలి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత కోలా ఆనంద్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కి ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా కూటమి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియ చేశారు. అదేవిధంగా నూతన సంవత్సరంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీకాళహస్తి వాయు లింగేశ్వర స్వామి వారి ఆశీస్సులు వారిపై ఎల్లవేళలా ఉండాలని కోరారు.



# తలకోన సిద్ధేశ్వరుని సేవలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి

**– పెద్దిరెడ్డితో కలిసి దర్శించుకున్న ఎంపీ మిథున్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి**





**యర్రావారి పాలెం, మేజర్‌న్యూస్:** తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి వారిని మాజీ మంత్రి, పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు దర్శించుకున్నారు. ప్రతి ఏటా కొత్త సంవత్సరం రోజున పెద్దిరెడ్డి, చెవిరెడ్డి కుటుంబీకులు కలసికట్టుగా తలకోన వెళ్లి స్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్లడం ఆనవాయితీ. ఆ మేరకు గురువారం తిరుపతి నుంచి బయలుదేరి తలకోన చేరుకున్నారు. భారీ కాన్వయ్‌తో పెద్దిరెడ్డి, చెవిరెడ్డి కుటుంబీకులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయం వద్దకు చేరుకోగ వేద పండితులు పూర?కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్న తరువాత ఆలయ ఈఓ రవీంద్రరాజు శాలువతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. వేద పండితులు వేద ఆశీస్సులు అందించారు. అనంతరం ఆలయ అన్నదాన కేంద్రంలో స్థానికులు ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు హాజరైన పెద్దిరెడ్డి , మిథున్ రెడ్డి, మోహిత్‌రెడ్డిలు అందరితో ఆత్మీయంగా మాట్లాడుతూ యోగక్షేమాలు అడగితెలుసుకున్నారు.

**వైసీపీ నేతల నుంచి అపూర్వ స్వాగతం :** తిరుపతి నుంచి తలకో నకు బయలుదేరిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి లకు దారి పొడవునా ఘన స్వాగతం పలికారు. మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి, ఎర్రావారిపాళెం మండల పార్టీ సీనియర్ నాయకులు చెంగల్‌రెడ్డి లు తిరుపతి నుంచి వారి వెంట రాగా భాకరాపేట సర్పంచ్ సాకిరి భూపాల్, మండల పార్టీ అధ్యక్షులు సింహాల మోహన్‌తో పాటు పలువురు పార్టీ సీనియర్లు సాదర స్వాగతం పలికారు. బాణా సంచా పేల్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎర్రావారిపాళెం, నెరబైలు ప్రాంతాల్లో కూడా పలువురు పార్టీ నాయకులు కాన్వయ్‌ను ఆపి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, మోహిత్ రెడ్డిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆలయం వద్దకు భారీగా చేరుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ శాలువలు, బొకేలతో వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపు లేటి హరిప్రసాద్ను ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకొని పలువురు కూటమి నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, జిల్లా నలుమూలల నుండి వచ్చిన జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## శివయ్య సేవలో హైకోర్టు జడ్జి జ్యోతిర్మయి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ జ్యోతిర్మయి, కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు.సదరు కార్యక్రమంలో ప్రోటోకాల్ ఎఈఓ మోహన్, కోర్టు ప్రోటో కాల్ జడ్జిలు శ్రీనివాస నాయక్, కృష్ణప్రియ, కోర్టు పర్యవేక్షకులు రవి, ఎపిఆర్ఓ రవి, స్థానిక కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ఎస్సీవి నాయుడు ఇంటివద్ద న్యూ ఇయర్ సంబరాలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీ వి నాయుడు స్వగృహంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య నూతన ఆంగ్ల సంవత్సరం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, వివిధ ఉద్యోగ సంఘాలు నాయకులు తరలివచ్చి ఎస్సీ వి నాయుడుకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ శ్రీకాళహస్తి శాఖ నాయకులు నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను ఎస్సీ వి నాయుడు చే ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ వి అభిమానులు, తెలుగుదేశం నాయకులు ఘనంగా సత్కరించారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ శ్రీకాళహస్తి శాఖ నాయకులు ఎస్సీవీ నాయుడు కలిసి ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఎస్సీ వి నీ సత్కరించారు. మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు నారాయణ యాదవ్, కొంతనేరి సర్పంచ్ బాలాజీ నాయుడు తదితర నాయకులు ఆధ్వర్యంలో ఎస్సీవీ నాయుడు, ఎస్సీ వి దిలీప్ ను భారీ గజమాలతో ఘనంగా సత్కరించి ఆంగ్ల సంవత్సర కేకులు కట్ చేయించారు. పలువురు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు, శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గం పలువురు పార్టీలు కు అతీతంగా తరలివచ్చి ఎస్సీ వీ నాయుడు పుష్ప మాలాలు, శాలువలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఘనంగా తెప్పదేవర పండుగ

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ముడిబాపన పల్లెలో గురువారం ఘనంగా తెప్పదేవర పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాస దీక్షతో సామూహికంగా దీపాలను ఊరేగింపుగా తీసుకుని వచ్చి గ్రామ దేవత గంగమ్మకు సమర్పించి, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సకాలంలో వర్షాలు కురిసి, పంటలు బాగ పండి, చెరువు నిండాలని ప్రతి యేటా ఆనవాయితీగా ఈ తెప్పదేవర పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నూతన ఆంగ్ల సంవత్సరం 2026 పురస్కరించుకొని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గురువారం సాయంత్రం కలెక్టర్‌ని కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించారు.

## కృపా లక్ష్మిని ఎమ్మెల్యే చేయడమే ముఖ్య ఉద్దేశం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుమార్తె, గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కృపాలక్ష్మిని ఎమ్మెల్యేగా చేయడమే ముఖ్య ఉద్దేశం అని మండల వైస్ ఎంపీపీ విజయ భర్త మాజీ సింగల్ విండో డైరెక్టర్ జిగిని ముని కృష్ణారెడ్డి అన్నారు. నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని గురువారం పుత్తూరులో క్యాంప్ కార్యాలయంలో కృపాలక్ష్మిని కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం కృపాలక్ష్మిని ఎమ్మెల్యేగా గెలిపించుకుని జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కోరారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త సమిష్టి కృషితో పని చేయాలన్నారు.

## శివయ్య సేవలో జమ్మూ కాశ్మీర్ గవర్నర్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నకు జమ్మూ కాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి కుటుంబ సమేతంగా విచ్చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి బాపిరెడ్డి, అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి రాహు కేతు పూజలు, అంతరాలయం దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీడీఓ సిబ్బంది



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే పులివర్తి నానిని గురువారం తిరుపతి రూరల్ మండలం ఎంపీడీవో సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఆయన్ని కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు



**చిట్టమూరు మేజర్ న్యూస్:** 2026 నూతన సంవత్సర వేడుకలను మండలంలో అట్టహాసంగా,అత్యంత వైభవంగా జరుపుకున్నారు.సంబరాలు అంబరానంటాయి. గడియారం ముళ్ళు 12 దాటుగానే సెలబ్రేషన్స్ మొదలైయ్యాయి.టపాసులు మోత,కేకుల కోత,యువత కేరింతలతో సంబరాలు మిన్నంటాయి. 2025కు వీడ్కోలు పలుకుతూ 2026కు స్వాగతం పలికి ఆనందోత్సాహాలతో యువత పెద్ద ఎత్తున అంబరాన్నంటేలా సంబరాలు జరుపుకుని ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మండలంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిట లాయడాయి. మల్లాంలోని వళ్ళీ,దేవసేనా సమేత స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి,రామ సాయి మందిరం,ఏకశిరి తిప్పపైవెలసిన భూతేశ్వర స్వామి,ఏకశిరి పాటిమిట్ట లోని నగరీశ్వర స్వామి,ఆరూరు చెంగాళమ్మ, అద్దెపూడిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి,గుణపాడు, చిట్టమూరు,ఎల్లసిరిలలో శివాలయాలు భక్తులతో కిటకీట లాడాయి. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చిన స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

## పెద్దిరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మొగసాల కుటుంబికులు



**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి చెందిన మొగసాల కుటుంబీకులు మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం రాత్రి ఆయన నివాసానికి చేరుకున్న మొగసాల కుటుంబీకులు, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, డీసీసీబీ చైర్మన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి, జిల్లా ఎంపీపీ ల సంఘము అధ్యక్షులు ఎం. రెడ్డప్పలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఆయన ఆశీర్వాదం పొందారు. ఈ సందరరేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొంటూ, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండలంలో సత్తా చాటాలని ఆయన వారికి సూచించారు.

## ఎమ్మెల్యేకి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలుగు తమ్ముళ్లు



**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** మండలంకు చెందిన తెలుగుతమ్ముళ్లు గురువారం పలమనేరు ఏ మ్మెల్యే అమరనాథరెడ్డిని ఆయన నివాసం లో కలిసి పుష్పగుచ్చములు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు బిఎం కిషోర్‌గౌడు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో మీకు అంతా మంచి జరగాలని,మిమ్మలను మంత్రిగా చూడాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి బి. సుబ్రహ్మణ్యం చెట్టి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరటికీ గిట్టుబాటు ధరను కల్పించండి

**– ఎస్.ఆర్ పురం మాజీ ఎంపీటీసీ తిరుమలేష్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అరటికి గిట్టుబాటు ధరను కల్పించాలని ఎస్.ఆర్ పురం మాజీ ఎంపీటీసీ తిరుమలేష్ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మల్ల ప్రసాదరావును కోరారు. గురువారం నగరం లోని స్థానిక లక్ష్మీ నగర్ కాలనీ లో చిత్తూరు ఎంపీ కార్యాలయంలో 2026 నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు ఎంపీ కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎస్.ఆర్ పురం మాజీ ఎంపీటీసీ తిరుమలేష్ ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అరటి గెలను ఎంపీకి అందజేస్తూ అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులకు మార్కెట్లో గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. స్పందించిన ఎంపీ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## వైభవంగా గురుదక్షిణమూర్తి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం సందరరేగా ఆలయ ప్రాంగణంలో గల శ్రీ గురు దక్షిణామూర్తి స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం, హారతులు, ధూప దీప నైవేద్యంలను ఆలయ ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పుర ప్రజలు పాల్గొన్నారు.



## సమాజాభివృద్ధిలో పత్రికలు కీలక భూమిక నేటి దిన పత్రిక సూర్య

**నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే గురజాల జగన్**



**చిత్తూరు బ్యూరో మేజర్‌న్యూస్:** సమాజాభివృద్ధిలో పత్రికలు కీలకమైన భూమిక పోషిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేస్తోందని చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. 2026 నూతన సంవత్సర సందర్భంగా నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ను ఆపత్రిక రీజనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, బ్రాంచ్ మేనేజర్ సురేష్ బాబుల నేతత్వంలో గురువారం శాసనసభ్యుల కార్యాలయంలో చిత్తూరు బ్యూరో లతో కలసి గురుజాల జగన్ మోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే సూర్య పత్రిక ప్రచురిస్తున్న వార్తలు ప్రజల మనసును చోరకొంటున్నాయని నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం వారి నిర్వహణకు నిదర్శనమన్నారు. పత్రిక దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. చిత్తూరు నియోజకవర్గ పరిధిలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు నేటి దినపత్రిక సూర్య ప్రభుత్వానికి సహకరిస్తుందని ఆశిస్తున్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుల వ్యక్తిగత కార్యదర్శులు కుమార్ స్వామి, గవాస్కర్, తెలుగుదేశం పార్టీ నగర పార్టీ అధ్యక్షులు నరేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి సత్యప్ప, నగర ఉపదేక్షరాలు వరలక్ష్మి, నగర మహిళ పార్టీ అధ్యక్షురాలు నలిని తిరు కుమార్, 32వ డివిజన్ అధ్యక్షురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ ప్రధానా కార్యదర్శి హేమావతి, పార్టీ నాయకులు త్రిమూర్తి నాయుడు, సోమశేఖర్, మల్లార్ , హర్షవర్ధన్, పండు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి, డాలర్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన బిబిఆర్...

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పులివర్తి నానికి, తుడా చైర్మన్, తిరుమల తిరుపతి ఎక్స్ అఫీషియో, తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్ దివాకర్ రెడ్డికి, టిడిపి రాష్ట్ర నాయకులు బిరుదాల భాస్కర్ రెడ్డి గురువారం వారిని కలిసి పుష్పగుచ్చాలు అందజేసి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.





## టీటీడీకి రూ.78 లక్షలు విలువైన ఔషధాలు విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌కు చెందిన త్రిశూల్ ఎంటర్‌ప్రైజర్స్ సంస్థ అధినేతలు చక్రధర్, శివరంజని అనే భక్తులు గురువారం టీటీడీకి రూ.78 లక్షలు విలువైన ఔషధాలను విరాళంగా అందించారు. ఈ మేరకు దాతల తరఫున టీటీడీ బోర్డు సభ్యులు సదాశివరావు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు ఔషధాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్ పాల్గొన్నారు.

**టీటీడీకి రూ.50 లక్షలు విరాళం :** చెన్నైకు చెందిన పొన్నయ నాగేశ్వరన్ అనే భక్తుడు గురువారం టీటీడీ శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.50 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.



## మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజక వర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం కుతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎద్దల ధనుంజయ రెడ్డి,కురుగొండ సహకార సంఘం డైరెక్టర్, టిడిపి యువ డైనమిక్ లీడర్ అలిమిలి మల్లికార్జున్ రెడ్డి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని వారి నివాసంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ, ప్రజల మనలను అందుకుంటున్నారని అన్నారు. వారి వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ఉన్నారు.

## టిడిపి నేత భువన్ కుమార్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకులు, తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ పి భువన్ కుమార్ రెడ్డికి నగరంలోని పలువురు ప్రముఖులు, తిరుపతి కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఉద్యోగులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, సన్నిహితులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భువన్ కుమార్ రెడ్డి ని ఆయన స్వగృహంలో శాలువలతో ఘనంగా సత్కరించి పూల బోకెలను అందజేశారు. నగరంలోని ఆకుతోట వీధి, పలు డివిజన్లకు చెందిన వారంతా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో కొత్త సంవత్సరములు ఏ కార్యక్రమం చేపట్టిన ఎటువంటి ఆటంకాలు కలగకుండా ముందుకు సాగాలని, భవిష్యత్తులో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో వెంకట రమణారెడ్డి, రమేష్ రెడ్డి, గురువారెడ్డి, సురేష్ రెడ్డి, రాజేంద్ర రెడ్డి, చంద్రారెడ్డి, సుదర్శన్ రెడ్డి తోపాటు కూటమి నాయకులు ఉన్నారు.

## బిజెపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**–పలువురు బిజెపిలో చేరిక**

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని బిజెపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు నూతన ఆంగ్ల సంవత్సర దినోత్సవ వేడుకను పురస్కరించుకొని భారీ కేక్ ను కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలకు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందరరేగా అధ్యక్షులు నగర బిజెపి కార్యకర్తలు పార్టీ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గూడూరు రెండో పట్టణ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన పలువురు మహిళా నాయకులు సుమారు 30 మంది నగర పార్టీ అధ్యక్షులు కె దయాకర్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. గూడూరు నగరంలో అనేక ప్రాంతాల నుండి భారతీయ జనతా పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని వారిని కూడా త్వరలో పార్టీలో చేర్చుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు బిజెపి మాజీ నగర అధ్యక్షులు ఆరికట్ల బాలకృష? నాయుడు, నగర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్, నగర సెక్రటరీ సిహెచ్ మస్తానయ్య, యువమోర్చా నాయకులు శివ కుమార్, ఓబీసీ మోర్చా నాయకులు కటికాల సురేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీజేఎం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నేటి దినపత్రిక సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం నగరంలోని స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి దినపత్రికసూర్య ప్రజలకు ప్రభుత్వానికి మధ్యవారధిగా ఉంటూ ప్రజా ప్రయోజకరవార్తలను ప్రచురిస్తూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను అధికారులకు, రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లే విధంగా వార్తలు ప్రచురిస్తూ పరిష్కార మార్గం చూపుతోందని అన్నారు. నూతన సంవత్సరంలో ప్రజా పాలనకు దోహదపడే మరిన్ని వార్తలను ప్రచురిస్తూ అభివృద్ధికి మార్గదర్శిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు గోపాల్, నగర ప్రధాన కార్యదర్శి పచ్చప్ప, టిడిపి నాయకులు గురజాల సురేష్, ఆర్ఎస్.నాయుడు, నేటి దినపత్రిక సూర్యస్టాఫ్ రిపోర్టర్ ఉమాశంకర్, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల కలియుగ వైకుంఠ త్రయోదశి నాడు తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా, దర్శించుకున్నారు. వీరికి టీటీడీ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి తీర్థప్రసాదాలు మూలమూర్తి దర్శనం కల్పించారు. అనంతరం వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. రంగనాయక మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా టీటీడీ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. వీరితోపాటు శ్రీవారిని దర్శించుకుని వైకుంఠ ద్వార దర్శనాన్ని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు, తమిళనాడు మంత్రి గాంధీ, దివంగత నటుడు కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి, సినీనటి నవ్య స్వామి ప్రముఖులు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు.







## ఈ ఏడాది రికార్డు స్థాయిలో లడ్డూల విక్రయం



**తిరుమల, మేజర్‌న్యూస్:** 2025 సంవత్సరంలో శ్రీవారి లడ్డూ ప్రసాదాలు రికార్డు స్థాయిలో విక్రయించబడ్డాయి. 2024వ సంవత్సరంతో పోల్చితే 10 శాతం అధికంగా లడ్డూలను భక్తులకు విక్రయించడం జరిగింది. గత ఏడాది 12.15 కోట్ల లడ్డూలను విక్రయించగా ఈ ఏడాది 13.52 కోట్ల లడ్డూలను టీటీడీ భక్తులకు విక్రయించింది. అంటే గత ఏడాదితో పోల్చితే 1.37 కోట్ల లడ్డూలను ఈ ఏడాది అదనంగా భక్తులకు విక్రయించడం జరిగింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా 2025 డిసెంబర్ 27వ తేదిన అత్యధికంగా 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారు. గత పదేళ్లలో ఇదే అత్యధిక విక్రయం. టీటీడీ గత సంవత్సరంగా ప్రతిరోజూ 4లక్షల వరకూ లడ్డూలను తయారు చేస్తోంది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుండి 10లక్షల లడ్డూల వరకు భక్తులకు అందుబాటులో ఉంచుతోంది. 700 మంది శ్రీవైష్ణవ బ్రాహ్మణులు శ్రీవారి పోటులో రెండు షిఫ్టుల్లో 24 గంటలు శ్రమిస్తూ నియమ, నిష్టలతో స్వామివారి లడ్డూ ప్రసాదాలను తయారు చేస్తారు. ఇటీవల కాలంలో లడ్డూల నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## నాణ్యమైన పరిపాలనకు శాంతిపురం మండలంనకు సర్టిఫికేట్ జారీ

### జిల్లా కలెక్టర్ సుమంత్ కుమార్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ కలిగిన ఈ సర్టిఫికెట్‌ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కె.రవికుమార్‌నాయుడు వారి ద్వారా శాంతిపురం మండల ఎంపీడీఓ ఏపీ ఆర్ కుమార్, వారి కార్యాలయ సిబ్బంది చిత్తూరు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో అందుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రణాళిక సమన్వయము, అమలు పర్యవేక్షణ, పరిపాలన నియంత్రణ మొదలగు కార్యక్రమాల పనితీరును పరిశీలించి అత్యంత ప్రతిష్టాత్మకమైన సర్టిఫికేట్ జారీ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్, సిఈఓ హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఇదే స్ఫూర్తితో నాణ్యతను కొనసాగించాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, సిబ్బంది పాల్గొన్నారు.






## 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ప్రారంభం

### మద్యం తాగి వాహనం నడిపితే లైసెన్సు రద్దు

### జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం రహదారి భద్రతా ప్రచార బ్యానర్లను స్థానిక తిరుపతి శాసనసభ ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పోలీసు వారి సమన్వయంతో బ్యానర్లు విడుదల చేశారు. జిల్లారవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు ఈనెల 1వ తారీకు నుంచి 31వ తారీకు జనవరి వరకు జరగనున్నాయని, ఈ మాసోత్సవంలో శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన అని సరికొత్త నినాదంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ రహదారి భద్రతా కార్యక్రమాల్లో పోలీస్, ఆర్ అండ్ బి, పంచాయత్ రాజ్, మునిసిపల్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ జాతీయ రహదారుల శాఖాధికారులందరు సమన్వయపరుచుకొని కార్యక్రమాలు అన్ని నిర్వహించాలన్నారు. స్థానిక రవాణాశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 25హెల్మెట్లను హోంగార్డ్స్ డ్రైవర్లకు అందించారు. ఈ రహదారి భద్రతకు సంబంధించి జనవరిలో అనేక రకాలైన అవగాహన కార్యక్రమాలు మోటార్‌వాహన నియమ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కేసులు నమోదు చేస్తారని వాహనదారులను హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారి డ్రైవింగ్ లైసెన్స్ మూడు నెలలు విధిగా రద్దు చేస్తామన్నారు. ముఖ్యంగా వే ఫౌండేషన్, మానవతా ఫౌండేషన్ స్థానిక రోటరీక్లబ్ వారి సహాయ సహకారాలతో అనేక రహదారి భద్రతా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. రహదారి భద్రత మనందరి బాధ్యతగా తిరుపతి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా మార్చాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న డ్రైవర్ లైసెన్సులు తక్షణమే రద్దుకు సిఫారసు చేయాలని రవాణా శాఖ అధికారులకు ఆదేశాలు తెలియజేశారు.





జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116




## వర్సిటీలలో అట్టహాసంగా న్యూయిర్ సెలబ్రేషన్స్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నగరంలోని పలు వర్సిటీలల్లో విద్యార్థులు న్యూయిర్ వేడుకలను అట్టహాసంగా జరుపుకున్నారు. బుధవారం అర్ధరాత్రి 12గంటలకు న్యూయిర్ కేక్లను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇందులో భాగంగా ఎస్వీయూ సీ బ్లాక్ వసతి గృహంలో పీజీ విద్యార్థులు సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. నూతన ఏడాదిలో ఉన్నత లక్ష్య సాధనవైపు అడుగులు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అలాగే సంస్కృత వర్సిటీ, వేదిక్ వర్సిటీలల్లో విద్యార్థులు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు.

## కమిషనర్ మౌర్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

–గూడాల చంగల్ రాయులు



**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్యకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినవీఆర్వో అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గూడాల చంగల్ రాయల్

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : కె. మణి నాయుడు



**బి ఎన్ కండ్రిగ మేజర్‌న్యూస్:** బి.ఎన్. కండ్రిగ మండల ప్రజానీకానికి, పార్టీ కార్యకర్తలకు, ఆప్త మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.మనందరికీ 2026 సంవత్సరం సుభిక్షం, ఆరోగ్యం, ఆనందంతో నిండిపోవాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నానీ తెలిపారు.ఈ కొత్త సంవత్సరంలో కూడా మనం అదే ఉత్సాహంతో, అదే సేవామనసు తో ప్రజల అభివృద్ధి కోసం కట్టుబడి ఉండాలి.ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండడమే మన విజయానికి మూలం.మన నాయకుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలతో ప్రేరణ పొంది, ప్రజల సమస్యలు విని, పరిష్కారం చూపించడం మన కర్తవ్యం. ఈ నూతన సంవత్సరంలో కూడా ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచుకొని.నా బి.ఎన్. కండ్రిగ మండలంలోని అన్నదమ్ములు, అక్క చెల్లెమ్మలందరికీ నూతన సంవత్సరం మన జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరి కుటుంబాలలో ఆనందంతో కళకళలాడాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.

## పలమనేరు సబ్ ట్రెజరీ అధికారికి ఘన సన్మానం



**పలమనేరు మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పలమనేరు నియోజకవర్గం పక్షాన పలమనేరు సబ్ ట్రెజరీ ఆఫీసరు కిరణ్ కుమార్ కి శాలువ పూల మాలలతో సంఘం నాయకులు ఘన సన్మానం చేశారు. ఈసందర్భంగా పలమనేరు సబ్ ట్రైజరీ ఆఫీసర్ వారు మాట్లాడుతూ... పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. గురువారం నుంచి ఫిబ్రవరి 28 వరకు జీవన్ ప్రమాణ్ యాఫ్ ద్వారా ఆన్ లైన్లో లైఫ్ సర్టిఫికెట్లు సమస్యపరి ష్కరిస్తామనితెలిపారు. లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించడానికి కార్యాలయానికి వచ్చిన 75 మందికి జీవన్ ప్రమాణ్ యాఫ్ ద్వారా కార్యక్రమాన్ని పెన్షన్ఇన్ చార్జ్ గుణశేఖర్,ఆధ్వర్యంలో పూర్తి చేసినామని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గురు రాజారావు, స్థానిక పెన్షనర్ల నాయకులు గౌస్, గౌడు, క్రిష్ణమూర్తి, మోహన్, గురుసామి నాయుడు వినాయకం నర్సింహులు ప్రకాష్ చంద్రశేఖర్ మస్తాన్ గోవిందయ్య, దొరస్వామి, సుబ్రహ్మణ్యం పొమ్మిడి, నిజాం సాహెబ్ ఈశ్వరాచారి, నాగభూషణం, సాంబయ్య, అక్బర్ బాషా, గుణశేఖర్,జ్యోతీశ్వరన్, సెల్వ కుమార్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లాలో ప్రశాంత ముగిసిన నూతన సంవత్సర వేడుకలు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** నూతన సంవత్సర సందరరేగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు కుటుంబ సభ్యులతో కలిసి జీవకోనలో రైజ్ స్వఛరేద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ శరణాలయాన్ని గురువారం సందర్శించారు. ఈ సందరరేగా స్వఛరేద సంస్థలో నివసిస్తున్న విద్యార్థులతో కలిసి వారి చేత కేక్ కట్ చేయించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విద్యార్థినులకు టవల్స్, నోట్‌బుక్స్, సబ్బులు, స్టేషనరీ సామగ్రిని అందజేశారు. జిల్లా ఎస్పీ స్వయంగా కుటుంబ సభ్యులతో కలిసి హాజరవడం పట్ల నిర్వాహకులు విద్యార్థినులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందరరేగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్. మాట్లాడుతూ “పుట్టుకతో ఎవరూ అనాథలు కారు. నిజంగా అనాథలు అనేవారు తమ బాధ్యతలను వదిలేసిన వారే” అని పేర్కొన్నారు. సమాజం పిల్లల భవిష్యత్తుపట్ల మరింత బాధ్యతతో వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం తిరుపతి జిల్లాలో ప్రశాంత ముగిసిన నూతన సంవత్సర వేడుకలు జరిగాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అలిపిరి సీఐ రామ్ కిషోర్ ఎస్సైలు సిబ్బంది శరణాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంను పురస్కరించుకొని మాజీ మంత్రి, ఎంపీ లకు ఘన స్వాగతం





**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని రొంపిచెర్ల మండలంలోని రొంపిచెర్ల క్రాస్ రోడ్డులో మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ రాష్ట్ర రీజినల్ కోఆర్డినేటర్, పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి లను వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికారు. నూతన సంవత్సరంను పురస్కరించుకొని తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి వారి ఆలయం ఆలయానికి వెళ్ళి అక్కడి నుండి సదుం మండలంలోని యర్రాతివారి పల్లె అయ్యప్ప స్వామి వారి ఆలయానికి వెళుతుండగా మార్గం మధ్యలో రొంపిచెర్ల క్రాస్ రోడ్డులో వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీలు మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్న విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ శ్రేణులు ప్రజలతో మరింత సన్నిహితంగా ఉండాలని సూచించారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకొని వెళ్లాలని కోరారు. అనంతరం మండల, గ్రామ స్థాయి వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నూతన సంవత్సరాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, మండల కన్వీనర్ కరీముల్లా, ఎంపీటీసీ సిరాజున్నిసా, వైఎస్సార్సీపీ నాయకులు సామకోటి సహదేవ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, అమరనాథ్ రెడ్డి, చెంచురెడ్డి, డాక్టర్ శ్రీనాథ్, సదాశివ రెడ్డి, కమలాకర్ రెడ్డి, హరిక్రిష్ణారెడ్డి, యుగంధర్ రెడ్డి, చింతల ద్వారకనాథ రెడ్డి, శ్రీనాథ నాయుడు, అల్లాబక్షు, మహబూబ్ బాషా, కోటా వెంకట రమణ, ఓబులేష్, బావాజీ సాహెబ్, మంజూర్, రాజాసాహెబ్, బావాజాన్, ప్రశాంత్ రెడ్డి, ప్రేమానందం, నీరజాక్షులు, గురునాథ్, ప్రేమానందం, సైపుల్ల ఖాన్, సిబ్బాల రవీంద్ర, పెద్దిరెడ్డి దేవేంద్ర రెడ్డి, యర్రంరెడ్డి, ఇజాజ్ బాషా తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ని కలిసిన బాస్ నాయకులు



పలమనేరు మేజర్ న్యూస్: పలమనేరు బలిజ అభ్యుదయ సేవ సంఘం (బాస్) సభ్యులు పలువురు ముఖ్య నాయకులు అందరూ కలిసి పలమనేరు శాసన సభ్యులు అమర్నాథరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలమనేరు శాసనసభ్యులు నూతనకాలు అమర్నాథ రెడ్డిని బాస్ గౌరవాధ్యక్షులు సుధాకర్‌తో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాస్ అధ్యక్షులు రూపేష్ ఉపాధ్యక్షులు జిల్లేడు అరుణ్ కుమార్, కార్యదర్శి దైవప్రసాద్, సహాయ కార్యదర్శి కోటీశ్వరులు, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, సుబ్బ నాగయ్య, మంజునాథ్, జనార్ధన్ ,సుబ్బు, వెంకటరమణ ,చంద్ర ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య

**ఓజిలి,మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, తేదేపా యువ నాయకులు పార్థసారథి దంపతులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య. గురువారం సులూరుపేట పట్టణం లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనివారు ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ, ప్రజల మనలను అందుకోవాలని ఉన్నత పదవులను పొందాలని ఆయన ఆకాంక్షించారు.ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ఉన్నారు.






## ఎమ్మెల్యేను కలిసిన టిడిపి నాయకులు

**పలమనేరు మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని గురువారం ఉదయం సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, పట్టణ అధ్యక్షులు కుట్టి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు కాజా, ఈడిగ సంఘం అధ్యక్షులు దీపికా కృష్ణమూర్తి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడు, పట్టణ కార్యదర్శి గిరి, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కిరణ్, అందరూ కలసి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి శాలువా కప్పి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, మదన్, రమేష్, నదీమ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఎన్ జి జి ఓ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**తిరుపతి రెవిన్యూ మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా అధ్యక్షులు శ్రీ యస్ సురేష్ బాబు ఆధ్వర్యంలో తిరుపతి సిటీ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు నూతన సంవత్సర సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేత ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నూతన సంవత్సరం 2026 టేబుల్ క్యాలెండర్ ని ఈరోజు కలెక్టరేట్లో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఎస్ సురేష్ బాబు మాట్లాడుతూ అసోసియేషన్ పరంగా తిరుపతి జిల్లా నూతనంగా ఏర్పడిందని జిల్లా మొట్టమొదటి అధ్యక్షుడిగా కలెక్టర్ కలవడం సంతోషంగా ఉందని త్వరలో తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు అందరూ కలెక్టర్ కలవడం జరుగుతుందని తెలిపారు .ఉద్యోగుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విషయంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ముందు ఉంటదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రఘు ఉపాధ్యక్షులు హేమగిరి శ్రీనివాసులు ,ప్రేమలత, శ్రీరాములు చెన్నకేశవులు శ్రీనివాసులు, కుమార్ తిరుపతి నగర శాఖ కార్యదర్శి బి లలిత్ కుమార్ మరియు కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్** , శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు, తెలుగుదేశం పార్టీ కుటుబ సభ్యులకు, పాత్రికేయ సోదరులకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీకాళహస్తి నియోజక వర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆంగ్ల నామ సంవత్సరం నూతన సంవత్సరం 2026 సందర్భంగా శ్రీకాళహస్తి ప్రజలను ఉద్దేశిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.కొత్త సంవత్సరం ప్రతి ఇంటికి సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దివ్య ఆశీస్సులతో 2026 సంవత్సరం నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త అవకాశాలు నింపాలని ప్రార్థించారు.గత సంవత్సరంలో ప్రజలు సహకారంతో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా పాలన సాగించాలని తెలిపారు. రైతులు సుభిక్షంగా ఉండాలని, యువత విద్యాఉద్యోగ రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మహిళలు ప్రతి రంగంలో ముందుకు సాగాలని కోరారు. పేదలు, బలహీన వర్గాలకు ప్రభుత్వం ద్వారా మరింత మేలు చేకూరేలా తన కృషి నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.నూతన సంవత్సరంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. చివరగా మరోసారి శ్రీకాళహస్తి ప్రజలందరికీ నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటా..

### -ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్** ఏపీఎస్ఆర్టీసీ మంగళం డిపో ఉద్యోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో తాను ముందు ఉంటానని ఎంప్లాయిస్ యూనియన్ మంగళం డిపో గౌరవ అధ్యక్షుడు, జనసేన నాయకుడు, వాకర్స్ ఇంటర్ నేషనల్ అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం స్థానిక మంగళం డిపో నందు హాస్టల్ నారాయణాద్రి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉద్యోగులకు ట్రావెలింగ్ బ్యాగులు, డైరీలు,క్యాలెండర్లు,అలాగే స్వీట్ బాక్సును ఆయన చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్కాట్ మాట్లాడుతూ.. ఉద్యోగులతో పాటు వారి పిల్లలకి కూడా చదువుల విషయంలో కానీ, అదేవిధంగా ఆసుపత్రుల విషయంలో ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఇ. రమేష్ కుమార్,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆలమడుగు మురగమ్మ, జోనల్ కమిటీ సభ్యుడు ఏ.మనోజ్, జిల్లా అధ్యక్షుడు జిఆర్.చంద్ర, కార్యదర్శి వి.మస్తాన్,డిపో అధ్యక్ష కార్యదర్శులు బి.శేషాద్రి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్ బాబు,బి.రామారావు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా శంకర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

**తిరుపతి, రెవెన్యూ, మేజర్ న్యూస్.** గురువారం స్థానిక రైల్వే కాలనీలో మాతృశ్రీ ఆవరణంలో అఖిలభారత యాదవ కుల రాష్ట్ర యువతఅధ్యక్షులు శంకర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు అట్టహాసంగా ఘనంగా జరిగింది. బాణాసంచా కాల్చి పలువురు రాజకీయనాయకులు యువత అభిమానులు వేల సంఖ్యలో రావడం జరిగింది బొకేలు ఇచ్చి శాలువా లతో సత్కరించి ఆశీర్వదించారు .,అభిమానుల మధ్య అట్టహాసంగా జరిగింది. మధ్యాహ్నం రుయా హాస్పిటల్ నందు 500 మందికి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. మిత్ర బృందంఅలిపిరి పాదాల మండపం వద్ద కొబ్బరికాయలు కొట్టి శంకర్ యాదవ్ ఆరోగ్యంగా మరిన్ని పదవులు అలంకరించాలనివెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో అన్నా రామచంద్ర యాదవ్, అన్నా అనిత, ఆర్కే హరి, శీను, సాయి ,చైతన్యాయా దవ్, దిలీప్ ,ఈశ్వర్ అనిల్ ,కాణిపాకం రాజేష్ , రమణ, అవినాష్, సాయి, నవీన్, మహేష్, పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్**
శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొట్టె సాయి కి శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు పలువురు ప్రముఖులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. రేణిగుంట ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు కందుకూరి మురళి మోహన్ రాయల్ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కందుకూరి మురళి మోహన్ రాయల్ మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక కేంద్రంగా మాత్రమే కాకుండా రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోందన్నారు. చైర్మన్ కొట్టె సాయి నాయకత్వంలో ఆలయం మరింత అభివృద్ధి చెందుతూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుతున్నాయని ప్రశంసించారు. నూతన సంవత్సరం సందర్భంగా దేవస్థానం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.దీనికి స్పందించిన చైర్మన్ కొట్టె సాయి, మీడియా ప్రతినిధులు సమాజానికి వాస్తవ సమాచారాన్ని చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రేణిగుంట ప్రెస్ క్లబ్ అసోసియేషన్ సభ్యులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో దేవస్థానం కార్యక్రమాలకు మీడియా సహకారం కొనసాగాలని కోరారు.



## వైయస్సార్సీపి నాయకుడు కె మణినాయుడికి శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్ ఆనంద్



**బి ఎన్ కండ్రిగ మేజర్ న్యూస్:** బి.ఎన్. కండ్రిగ మండలం కారణమెట్ట గ్రామానికి చెందిన వైయస్ ఆనంద్ వాళ్ళ మిత్రుడు ఉగ్గుమూడి రాజశేఖర్ బియన్ కండ్రిగ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొణతనేని మణి నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.వారి ఆశీస్సులు తీసుకున్నారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించండి..

### ప్రజలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజ్ఞప్తి

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్** నూతనంగా నిర్మించబడుతున్న 132/33 కె.వి తూకివాకం విద్యుత్ కేంద్రానికి ఇన్కమింగ్ సరఫరా కోసం 132 కెవి రేణిగుంట-చంద్రగిరి లైన్ దగ్గర స్ట్రింగింగ్ పనులు శుక్రవారం (2వ తేదీ) జరుగుతున్నాయని ఏపీ ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) కే.శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కారణంగా అత్యవసర పరిస్థితుల్లో 132 కె.వి కెవి చంద్రగిరి,132కెవి అలిపిరి,132 కెవి తిరుమల లో ఒకవేళ విద్యుత్ అంతరాయం ఏర్పడినట్లయితే ప్రజలు పెద్ద మనసుతో తమకు సహకరించవలసిందిగా ఇఇ విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే థామస్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ కు మండలంలోని గంటా వారి పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బండి విష్ణువర్ధన్ రెడ్డి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. గురు వారం ఎమ్మెల్యే థామస్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి సన్మా నించారు. 2026 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో తెదేపా బలోపేతానికి మరింత కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకు పలువురు నాయకుల శుభాకాంక్షలు

**నాయుడుపేట,మేజర్ న్యూస్** మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం కుతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎద్దల ధనుంజయ రెడ్డి,కురుగొండ సహకార సంఘం డైరెక్టర్ .టిడిపి యువ డైనమిక్ లీడర్ అలిమిలి మల్లికార్జున్ రెడ్డి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని వారి నివాసంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ, ప్రజల మనలను అందుకుంటున్నారని అన్నారు. వారి వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ఉన్నారు.






## ఎమ్మెల్యేను కలిసిన కౌన్సిలర్ బిఆర్సి కుమార్

**పలమనేరు మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలమనేరు నియోజక వర్గం ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని గురువారం ఉదయం మున్సిపల్ కౌన్సిలర్ బిఆర్సి కుమార్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు కాజా,గంగవరం అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడు,తోపాటు టిడిపి నాయకులు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి శాలువా కప్పి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ నదీమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దంపతులకు సన్మానించిన మున్సిపల్ కమిషనర్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, తేదేపా యువ నాయకులు పార్థసారథి దంపతులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు



తెలియజేశారు నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా. గురువారం సులూరుపేట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఎమ్మెల్యే దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన

# మండల తేదేపా నేతలు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, తేదేపా యువ నాయకులు పార్థసారథి దంపతులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఓజిలి తేదేపా మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, బెల్లం ప్రభాకర్ నాయుడు, ఏం సి డైరెక్టర్లు కాటూరు కోటేశ్వరరావు, దువ్వూరు పవిత్ర రెడ్డి , యువ నాయకులు పేరం శెట్టి. నాగయ్య, వీర్ల గుణపాడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పరదేశి, సీవీ యాదవ్, పరసా రత్నం గురునాథ్ ,శివరాజ్, వెంకటేష్ బాలాజీ, ఉదయ్ తదితరులు గురువారం సులూరుపేట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.





## ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**మండల పరిధిలోని ఏ కొత్తకోట గ్రామ సమీపంలో గురువారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో వెళ్తున్న ఏ కొత్తకోట గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటరమణ(60) అక్కడికక్కడే మృతి చెందారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

